అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 15వ తేదీ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం సభకు పెద్ద సంఖ్యలో అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొని ఛలో విజయవాడ జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో శుక్రవారం అగ్రిగోల్డ్ కస్ట మర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. చలో విజయవాడ కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వారం రోజుల్లో రూ.1,183 కోట్లు విడుదల చేసి 14 లక్షల మంది రూ.10, రూ.20 వేలలోపు పొదుపు చేసుకున్న పేదవారందరికీ సంపూర్ణ న్యాయం చేస్తానని బాధితుల ఆమరణ నిరాహార దీక్ష వేదికపై నుంచి 2017న ప్రతిపక్ష నేత హోదాలో నేటి సీఎం చెప్పిన మాట ఈ రోజుకి పూర్తిగా నెరవేర్చలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఇంకా మా చెవుల్లో ధ్వనిస్తూనే ఉన్నాయని అన్నారు. నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుప తయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందనలు వినిపించవా... మాట తప్పను మడం తిప్పను అంటే ఇదేనా అని ప్రశ్నించారు. పేదల సంక్షేమ పథకాల కోసం లక్షల కోట్లు బటన్ నొక్కి ఉచి తంగా ఇస్తున్న ముఖ్యమంత్రి కంపెనీకున్న వేల కోట్ల ఆస్తులను ప్రభుత్వం చేతిలో పెట్టుకొని న్యాయం ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. డిపాజిట్‌దారుల కష్టార్జితం ఏజెంట్ల కృషితో కూడిన ప్రజల సొమ్మును ఇప్పించడంలో జాప్యం ఎందుకు జరుగుతుందని నిలదీశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు చేసిన నిరం తర పోరాటాల కారణంగా రూ.9.06 కోట్లను 10.40 లక్షల మందికి రెండు విడతలుగా సాధించుకోగలిగామని అన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబాన్ని విచారించి ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని అన్నారు. అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు చక్రధర్ బాబు, ప్రధాన కార్యదర్శి పేర్ల కృష్ణ, కోశాధికారి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జనసేన కార్యాలయంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-తాడేపల్లి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మ దినం సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కొలనకొండ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న జన సైనికులు అందరూ పాల్గొనాలని కోరారు. జనసేన తాడేపల్లి పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా ఉండవల్లికి చెందిన శింగంశెట్టి వెంకట్‌ను నియమించారని, అలాగే మండల యువజన విభాగం అధ్యక్షుడిగా ఇప్పటం గ్రామానికి చెందిన తిరుమలశెట్టి నరసింహను నియమించినట్లు తెలిపారు. మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు మాట్లాడుతూ తనకు మండల యువజన విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. త్వరలోనే మండల యువజన విభాగం కమిటీ పూర్తి చేస్తామని తెలిపారు.

కొత్తగా 242 ఫించన్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడికొండ : మండ లంలో కొత్తగా 242 పింఛన్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో అత్తోట దీప్తి శుక్రవారం తెలి పారు. మంజూరైన పింఛన్లను ఆయా గ్రామాలలో పంపిణీ చేసినట్లు చెప్పారు. డీఆర్‌డీఏ పీడీ హర హరనాథ్ తాడికొండలో పింఛన్లను పంపిణీ చేశారు. పాత పింఛన్లను వెరిఫికేషన్ చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, ఈఓఆర్‌డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీతో ప్రజలకు భరోసా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'తో ప్రజలకు భరోసా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక 49వ డివిజన్ లోని వేళాంగిణి నగర్ నుండి పరిశీలకులు కనకాచారి, మద్దిరాల మ్యాని, తెలగతోటి సుధీర్లతో కలిసి బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తుందో వివరించేందుకు, 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరిట నేటి నుంచి 45 రోజుల పాటు తాము ప్రజల్లోకి వెళ్లేందుకు తాము ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, ప్రజలను కలవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. అనంతరం డివిజన్‌లోని ప్రజలను కలిసి, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి కుటుంబకు ఎంత లబ్ధి చేకూరుతుందో చెప్పి, ఈ పథకాల అమలుపై హామీ పత్రాన్ని అందజేశారు. టీడీపీ నాయకులు ఈరంటి వరప్రసాద్, లాల్ వజీర్, రావిపాటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీమా మార్కెట్‌లో తిరుగులేని శక్తిగా ఎల్ఐసీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొ రేషన్: ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ బీమా మార్కెట్‌లో ఎల్ఐసీ తిరుగులేని శక్తిగా ఎదిగిందని బండ్లమూడి హనుమాయమ్మ బాలికల జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సుమతి అన్నారు. ఎల్ఐసీ 68వ సంస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక అరండల్‌పేట ఎల్ఐసీ కార్యాలయంలో వారోత్సవాలు ప్రారంభమైనాయి. ప్రారంభోత్సవ సభకు సీనియర్ బ్రాంచి మేనేజర్ జి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయకరణ నాటి నుంచి గత 67 సంవత్సరాల కాలం లో సంస్థ సాధించిన ప్రగతిని, విజయాలను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుమతి ప్రసంగిస్తూ 1956లో రూ.5కోట్ల ప్రారంభ పెట్టుబడితో మొదలైన ఎల్ఐసీ అద్భుత ప్రగతిని సాధిస్తూ నేడు రూ.45 లక్షల కోట్ల ఆస్తులను కలిగి ఉండటం అభినందనీయమని, దేశంలోని అన్ని రంగాలకు నిధులు కేటయిస్తూ మన ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో అసెస్టెంట్ బ్రాంచి మేనేజర్ బి.రవీంద్ర, పాలనాధికారులు ఎమ్.డి.రఫీ, జి.కిశోర్ కుమార్, ఏజెంట్స్ యూనియన్ జోనల్ అధ్యక్షులు మార్కండేయులు, వీవీకే సురేష్, పి.వి.రమణ, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, శ్రీదేవి పాల్గొన్నారు.

కొలకలూరులో పురందేశ్వరి పర్యటన

విశాలాంధ్ర-తెనాలి : నా భూమి - నా దేశం కార్యక్రమంలో భాగంగా తెనాలి నియోజకవర్గం కొలకలూరు గ్రామంలో పాటిబండ్ల రామకృష్ణ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి ఒక కలశం తీసుకొని వెళ్ళి కొంచెం మట్టిని సేకరించారు. ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఏక్ భారత శ్రేష్టభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మీ గ్రామంలో ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరిస్తున్నాం ఇదేవిధంగా దేశంలోని అన్ని గ్రామాల నుండి ఈ విధంగా మట్టిని సేకరించి ఈ మట్టి మొత్తాన్ని దేశ రాజధాని ఢిల్లీలో ఒక చోట ఉంచి అమృత్వనం పేరుతో అక్కడ మొక్కలు నాటి ఒక వనాన్ని పెంచడం జరుగుతుందన్నారు. తద్వారా కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా మనందరం ఒకటి అనే భావం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ, బిట్రా శివన్నారాయణ, చందు సాంబశివరావు, తులసి రామచంద్ర ప్రభు, జయప్రకాష్ నారాయణ, సాదినేని యామిని, మాగంటి సుధాకర్, యాదవ్, హరికృష్ణ, బిజెవైయం రాష్ట్ర అధ్యక్షులు వంశీ వనమా నరేంద్ర భాస్కర్, నన్నపనేని హరీష్ పాల్గొన్నారు.

శ్రావణ్‌కుమార్‌ను కలిసిన దానబోయిన

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌ను శుక్రవారం తాడేపల్లి బైపాస్ రోడ్డులో వారి నివాసంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ పలువురు టీడీపీ నాయకులు మర్యాద పూర్వకం కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర గుంటూరు జిల్లాలో లక్ష మంది జన సమీకరణ చేసి లోకేష్ పాదయాత్ర జిల్లాలో విజయవంతం చేసిన సందర్భంగా అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగంటిపాటి పూర్ణచంద్రరావు, కటారి అప్పారావు, వాకా మాధవరావు, దానబోయిన రామారావు, బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, కె.జగన్, తాడిబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి: సీపీఐ

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న భారాలను ప్రతిఘటించేందుకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. కామ్రేడ్ బుర్రముక్కు సర్వారెడ్డి 9వ వర్ధంతి సభ శుక్రవారం ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో(నీలం రాజశేఖర్ భవన్‌లో) సీపీఐ సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య సర్వారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కులు కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతులు వ్యవసాయంను మర్చిపోయారన్నారు. చదువుకున్న వారికి రిజర్వేషన్లు ప్రాధాన్యత లేకుండా చేసిన నరేంద్ర మోదీకి ఘోరి కట్టే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. సర్వారెడ్డి నమ్మిన సోషలిస్టు సిద్ధాంతం కోసం పేదల పక్షాన నిరంతరం పోరాడే వారని అన్నారు. సర్వారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఏఐటీయూసీ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ కోటీశ్వరులకు ఊడిగం చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజానీకంతోపాటు వ్యాపార వర్గాలను సైతం సమస్యలతో ముంచెత్తుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే ఆయుధంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల కాలంలో దేశంలో మహిళలపై హత్యలు, హత్యాచారాలు, నిరుద్యోగం, మత ఘర్షణలు విపరీతంగా పెరిగాయని, ప్రజలపై పన్నుల భారాలు అధికంగా వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ దాంగే, మునగాల రామారావు, షేక్ కాశీం, శీలం శ్యామ్, గంజి వెంకయ్య, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

6,987 మంది కౌలు రైతులకు రైతు భరోసా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా ఐదవ సంవత్సరం మొదటి విడతలో అర్హత పొందిన 6,987 మంది కౌలు రైతులకు రూ.5.240 కోట్లు వారి ఖాతాలకు జమ చేశారని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదవ ఏడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసా మే నుండి ఆగష్టు నెల వరకు కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు ఇన్ పుట్ సబ్సిడీ నిధులు మంజూరు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా విడుదల చేశారు. కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ మండేపూడి పురుషోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసా పథకం ద్వారా పంటల పెట్టుబడికి అందిస్తున్న ఆర్థిక సాయం పంటల సాగుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖాధికారి రవీందర్, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఓపీఎస్ పునుద్ధరించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, ఓపీఎస్ సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిని కలిసి నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్. కరీముల్లా షాఖాదరి, మహిళా సంఘ నాయకులు నీలిమ, మల్లేశ్వరి, రోజా రాణి, రూప పెన్షనర్ సంఘ నాయకులు కేశవరెడ్డి, గ్రామ-వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా అధ్యక్షులు టీవీఎస్ మణికంత, ఒపియస్ ఉద్యోగ సంఘ నేతలు ఉన్నారు.
నోట్: ఈ వార్తను ప్రచురించగలరు.

భారత చైతన్య యోజన పార్టీ ఆధ్వర్యంలో జాబ్ మేళా

విశాలాంధ్ర-గుంటూరు: భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆర్‌సీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ తెలిపారు. మంగళగిరిలోనే హ్యాపీ రిసార్ట్స్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 500 కంపెనీల నుంచి సుమారుగా 50 వేల మంది పైగా నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ సంబరాలలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ ఇలా ప్రతి నిరుద్యోగికి జాబ్ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి కనీసం స్పందన లేకుండా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఏటా సాక్షి క్యాలెండర్ విడుదల చేసుకుంటున్నాడు గాని జాబ్ క్యాలెండర్ విడుదల చేయట్లేదని ఎద్దేవాచేశారు. జాబ్ మేళాకు వచ్చే వారికి ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కూడా కల్పించే ఆలోచనలో ఉన్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి మూడు రాజధానులు అవసరం లేదని, ఆంధ్రప్రదేశ్‌కి ఒకే ఒక్క రాజధాని అది అమరావతి అని ఘంటాపథంగా చెప్పారు. పుంగనూరులోనే పోటీ చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని అన్నారు. జాబ్ మేళా అయిపోయిన తర్వాత రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, గ్రామ కమిటీలు వేస్తామని అన్నారు.

లోకేష్ సహకారంతో తోపుడు బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో పగడాల నాగమణికి జీవనోపాధి నిమిత్తం తోపుడు బండిని అందచేశారు. ఈ సందర్భంగా నాగమణి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండవ గోపాలరావు, దాసరి పాండు రంగారావు పాల్గొన్నారు.

పైప్ లైన్ లీకు మరమ్మతు పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఏర్పడిన లీకు మరమత్తు పనులు వేగంగా పూర్తి చేసి, షెడ్యూల్ మేరకు శనివారం ఉదయం పాక్షికంగా, సాయంత్రం నుండి యధావిధిగా తాగునీటి సరఫరా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద జరుగుతున్న పైప్ లైన్ లీకు మరమత్తు పనులను తనిఖీ చేసి, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌తో పనుల వేగవంతం, పనుల్లో నాణ్యాతా ప్రమాణాలపై తగు ఆదేశాలు జారీ చేశారు. పనులు జరిగే ప్రాంతంలో ఈ.ఈ.లు దగ్గర ఉండి పర్యవేక్షణ చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ.లు సుందరరామిరెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాస్, డి.ఈ.ఈ. శ్రీనివాసరెడ్డి, ఏ.ఈ. అనూష, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన బత్తుల దేవానంద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లా గ్రంధాలయ సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరిని కోరారు. ఈ మేరకు శుక్రవారం జీఎంసీలోని ఆమె ఛాంబర్‌లో కీర్తి చేకూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బత్తుల దేవానంద్ మాట్లాడుతూ గ్రంధాలయ సంస్థకు గుంటూరు నగరపాలక సంస్థ నుంచి రావాల్సిన కొంత సెజ్ బకాయి ఉందని, గ్రంధాలయాల అభివృద్ధికి తక్షణమే ఆ బకాయిని విడుదల చేయాలని కోరారు. స్పందించిన కమిషనర్ కీర్తి చేకూరి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో గ్రంధాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఏసీ)కె ఝాన్సీ లక్ష్మీ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భూమిపై పెట్టిన పెట్టుబడి రెండింతలు వస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పేర్కొన్నారు. మంగళదాస్ నగర్ మెయిన్ రోడ్‌లో ఉన్న అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో శ్రవణ్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ వారి ప్రతిష్టాత్మక వెంచర్ అయిన గ్రీన్ గ్రేస్ శాండిల్ ఆగ్రో ఫామ్స్‌కు చెందిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ డాక్టర్ పీవీ రావు, కోలా మణికంత, అన్నం రమేష్ బాబు, అన్నం నాగేంద్రం తలపెట్టిన చందనం రంగంలో ముమ్మందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ రంగంలో వారంతా దినదినాభివృద్ధి చెందుతూ ఉండాలని కోరారు. అనంతరం డాక్టర్ పివి రావు మాట్లాడుతూ మా ఫామ్స్ లో చందనం, నేరేడు, అవకాడ ఫ్రూట్స్ కు చెందిన మొక్కలను డెవలప్ చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేలా కస్టమర్లు బెనిఫిట్ పొందేలా తమ వెంచర్ ఉంటుందన్నారు. నేటి ఆధునిక కాలంలో చందనం యొక్క అవసరత ఎంతైనా ఉందని, భూమిపై పెట్టుబడి పెడితే ఎప్పటికైనా లాభమే తప్ప నష్టం ఉండబోదని కస్టమర్ శ్రేయోభిలాషులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోలా భవాని, జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, కార్పొరేటర్లు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

తోపుడు బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో శుక్రవారం సాయంత్రం టీడీపీ కార్యాలయం ఎదుట మానుపాటి అరుణకి టీడీపీ నాయకులు తోపుడు బండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 15వ వార్డు ప్రధాన కార్యదర్శి ఎస్‌కే బాజీ, మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి తాడిబోయిన భాస్కర్, సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, పట్టణ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, పట్టణ టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు కంభం సాయిచంద్, విష్ణు, కరిముల్లా పాల్గొన్నారు.

రేపు ఎంవీఎన్ కపర్ది శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు : స్వాతంత్ర సమర యోధులు, సీపీఐ నాయకులు, కార్మికోద్యమ నిర్మాత కామ్రేడ్ ఎంవీఎన్ కపర్ది శత జయంతి ఉత్సవాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదిన ఉదయం 10.30 గంటలకు గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్‌కే హాలులో నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కపర్ది శత జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగే కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారని వెల్లడించారు. అదేవిధంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు సభా పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. 'వర్తమాన ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు-కార్మిక వర్గం పాత్ర' అనే అంశంపై పౌరహక్కుల ఉద్యమ ప్రముఖ నాయకులు, హైదరాబాద్ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జి.హరగోపాల్, 'భారత ప్రజాస్వామ్యం-రాజ్యాంగం-ఒక పరిశీలన' అనే అంశంపై ఏఎన్‌యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ వి.అంజిరెడ్డిలు ప్రసంగిస్తారని వివరించారు. అదేవిధంగా కపర్ది కుమారుడు, కేంద్ర సాహిత్య అకాడమి సభ్యులు మందలపర్తి కిషోర్ హాజరుకానున్నట్లు తెలిపారు. కపర్ది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమ ప్రముఖులని, పార్టీలో వివిధ బాధ్యతలలో పనిచేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఏఐటీయూసీని బలీయమైన శక్తిగా నిర్మించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైందని కొనియాడారు. సమాజంలో అంటరానివారిగా తీవ్ర అవమానాలకు గురౌతున్న రెల్లి కులానికి చెందిన పారిశుధ్య కార్మికుల సంఘాన్ని స్థాపించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఏర్పాటు ఘనత కపర్దికే దక్కుతుందని అన్నారు.

జయప్రదానికి ఏఐటీయూసీ నాయకుల పిలుపు

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఘనంగా స్టాఫ్ యూనియన్ ఫార్మేషన్ డే

విశాలాంధ్ర-మంగళగిరి : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ఏర్పడి 4 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం గుంటూరు మాడ్యూల్లో ఉన్న అన్ని బ్రాంచీలలో యూనియన్ ఫార్మేషన్స్ డే సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గుంటూరు మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో మంగళగిరిలో షారోన్ చిల్డ్రన్ హెరీమ్‌లో ఉన్న పేద బాలబాలికలకు నిత్యావసర సరుకులను ఆ సంస్థ మేనేజరు వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఓ మంగళగిరి హెచ్ఆర్ శివయ్య, ఏజీఎస్‌లు కోటిరెడ్డి, నరేంద్రకుమార్, ఎల్ఎస్ మేఘ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌బీఓలో రీజినల్ మేనేజరు యూనియన్ డీజీఎస్ ఆధ్వర్యంలో యూనియన్ ఫార్మేషన్స్ డే ప్రత్యేక కేక్ కటింగ్ జరిగింది. ఈ సందర్భంగా డీజీఎస్ శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ యూనియన్ పటిష్టతకు సభ్యులందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

కొలకలూరులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-తెనాలి : మండలంలోని కొలకలూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం మెయిన్ రోడ్డు, బి.ఆర్.అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద నుండి 9వ రోజు తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు నిర్వహిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో అధికారం కోసం పథకాలు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, కానీ జగనన్న ఇచ్చిన మాటకోసం ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదుర్కొని అమలు పరిచారని తెలిపారు. కరోనా మహమ్మారి, గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన అప్పులు, ప్రకృతి భీభత్సాన్ని సైతం తట్టుకొని ప్రజలకు మేలు చేస్తున్న జగనన్న మంచి మనస్సు దూరదృష్టి మరెవ్వరికీ లేదని కితాబిచ్చారు. జరగబోయే ఎన్నికల్లో కూడా జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించి ప్రజలు జగనన్న సేవలను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చెన్నుబోయిన శ్రీనివాసరావు, కోడూరి స్వప్న, రమేష్, దోసపాటి నాగదేవి, చక్కా సీతమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకలు మంగళగిరి మండలం కాజాలో ఆ పార్టీ నాయ కుడు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. జనసేన పార్టీ నాయకుడు ఆమంచి స్వాములు కేక్ చేశారు. ఈ సంద ర్భంగా స్వాములు మాట్లాడుతూ నిజాయితీతో కూడిన రాజకీయాలు అందిం చేందుకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతమొందించి సుపరిపాలన తేవాలంటే వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్‌ను సీఎంగా చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవబోతు తేజ, తిరుమలశెట్టి కొండలరావు, కౌతారపు సుందరయ్య, నీలాద్రి వంశీ సాయి, కె.తేజ, సుధా పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కంకణాల శంకర్ తండ్రి సాంబశివరావును ఆమంచి స్వాములు పరామర్శించారు.

ఆర్కే సహకారంతో తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : శనివారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) సొంత నిధులతో శుక్రవారం తాడేపల్లి పట్టణ పరిధిలో క్రిస్టియన్‌పేట వైసీపీ కార్యాలయంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణంలోని పలు ప్రాంతాలు బ్రహ్మానందపురం, ప్రకాష్ నగర్, ముగ్గురోడ్డు, సలాం సెంటర్, మహానాడు, ఒకటో వార్డు, అమరారెడ్డినగర్, ప్రాంత నిరుపేదలైన వారికి 15 టిఫిన్ బండ్లు, 11 తోపుడు బండ్లు, రెండు ఫ్లాట్‌ఫామ్ రిక్షాలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, గుంటూరు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు మేకా వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళ రైతు విభాగాల అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బత్తుల దాసు, సంపూర్ణ పార్వతి, బందాపు రుక్మంగా రెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలగా గాలేయ్య, ఉదయరాజు, గోపి, వికాస్, అంబరావు, ఉప్పు శీను, కొండ, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK NILOUFER FATHIMA (Old Name), D/o. SHAIK AKBAR BASHA, R/o. D.No.5-15-4/1, 2/14 Brodipet, Guntur - 522002, Guntur District, Andhra Pradesh, have changed my name to SHAIK NILOUFOR FATHIMA. Hereafter my name is known as SHAIK NILOUFOR FATHIMA.

Change of Name

I,BANDELA VENKATA SUSEELA,D/o.BANDELA VENKAIAH, R/0.26-39-120/2A,3rd lane, Sriram Nagar, A.T.Agraharam, Guntur, Henceforth be know as POGULA SUSEELA,W/o.Mr.POGULA NAGESWARARAO,BY POGULA SUSEELA.

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన కృష్ణాజిల్లా, విజయవాడ, ఆటోనగర్, సనత్‌నగర్ 4వ లైను, డోర్.నెం.16-48 కాపురస్థుడు గఫ్ఫార్ బేగ్ గారి కుమారుడు ఇర్షాద్ అహమ్మద్ బేగ్(Cell: 7207760760)గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా.మా క్లయింటు పేరిటికి రిజిష్టర్ కాబడిన దఖలు శటిల్‌మెంట్ దస్తావేజు నెం.2112/2017నకు లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నెం.2606/2007 యస్.ఆర్.ఓ. గుంటూరు గల ఒరిజినల్‌ను ది.21-08-2023న అరండల్‌పేటలోని మా క్లయింటు బంధువుల ఇంటికి తీసుకొని వచ్చి అనంతరము తన వ్యక్తిగత పనుల నిమిత్తం శంకర్‌విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్‌కు ఆటోలో వెళుచుండగా సదరు లింకు దస్తావేజు గల కవరు మార్గమధ్యములో జారిపడి పోయినది. సదరు దస్తావేజు కోసం ఆ చుట్టు ప్రక్కల ఎంత వెతికినను దొరికియుండలేదు. కావున ఎవరికైనా సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.26006/2007 దొరికిన యెడల మాక్లయింటుకు అందజే సిన యెడల తగిన పారితోషకం ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతము చేసినయెడల మాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులౌదురు.

T. VASUDEVA, M. SRINIVASA REDDY, Advocates, Gujjanagundla, Guntur.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S. NO. 622/2011

Between:
1. Miriyala Vijaya Bhanu
2. Marrapu Samba Siva Rao -Plaintiffs
And
Alapati Jagannadham -Defendant

To:
The plaintiff No. 1
Miriyala Vijaya Bhanu,
W/o Surinaidu @ Suryanarayana, Hindu, 42 years, Agricultural Labour, R/o D.No: 12-80/C, Sundaraiah Nagar, Tadepalli, Tadepalli Mandal, Guntur District-522501.

పై నెంబరు దావాలోని 1వ వాదికి శ్రీ కోర్టువారు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా ప్రతివాది యొక్క written statement తీసుకొను నిమిత్తం నోటీసులు జారీచేసి యున్నారు. కావున సదరు 1వ వాది ది.05-09-2023వ తేది ఉదయం గం. 10.30ని.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

By order of the court

Sri. M. Samba Siva Rao.
Smt. M.V.L. Gopi Ratnam,
Sri. M. Koti Nagaiah, Advocates,
D.No: 27-30-7, Akulavari street,
Governorpet, Vijayawada -2.
Cell : 9948092920

Vijayawada,
Dt:1-9-2023.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

నూతన పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల : గ్రామ సచివాలయంలో శుక్రవారం వైఎ స్సార్ పెన్షన్ యోజన పథకం కింద నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. 100 మందికి నూతనంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ పెన్షన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.నాగేశ్వర రావు, గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ పోలయ్య, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామ వలంటీర్లు, సిబ్బంది, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి వడ్డెర కుటుంబాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన వంద వడ్డెర కుటుంబాలు వైసీపీలో చేరాయి. శుక్రవారం మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వల్లెపు బ్రహ్మయ్య, ఓర్సు బాబురావుల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరికీ మంత్రి అంబటి, మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ నాయకులు సూరిబాబు ఇతర మండల నాయకులు వైసీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి తొండపి గ్రామంలో ఊహించని మెజార్టీ తీసుకురావాలని ఆకాంక్షించారు. వైసీపీ తీర్థం పుచ్చుకున్న వారిలో ఓర్సు గురవయ్య, కొండలు దుర్గారావు, బందారు కోటేశ్వరరావు, నాగరాజు, వెంకటేశ్వర్లు, బత్తుల అంజి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, బోరుపోతు కాటయ్య, మండల కన్వీనర్ నక్క శ్రీను, ఎంజేఆర్ లింగారెడ్డి, సిరిగిరి గోపాలరావు, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, పట్టణ రూరల్ మండల కన్వీనర్లు సహేరా మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, అచ్యుత శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గంలో 250 మంది యానిమేటర్లు పని చేస్తున్నారని, వారు డ్వాక్రా గ్రూపు సభ్యులకు లోన్లు ఇప్పించటం, సబ్సిడీ పథకాలు ఇప్పించటం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందించటం వంటి కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించుతున్నారని, డ్వాక్రా మహిళల అభ్యున్నతి పట్ల వారు చేస్తున్న కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వారు గత ప్రభుత్వంలో రూ.3 వేలు గౌరవ వేతనం తీసుకుంటే ప్రస్తుతం జగనన్న ప్రభుత్వములో రూ.8 వేలు గౌరవ వేతనం అందుకుంటున్నామని యానిమేటర్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు తమ సంతోషాన్ని తెలియచేశారు. 2021 తదుపరి నూతనంగా ఏర్పాటు అయిన గ్రామ సంఘాలలో నియమించిన యానిమేటర్లకు గౌరవ వేతనం అందటం లేదని, అలాగే యానిమేటర్లు అందరికి హెచ్ఆర్ పాలసీని వర్తింపచేయాలని యానిమేటర్లు ఎమ్మెల్యేను కోరారు. సమస్యలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈద సాంబిరెడ్డి, వైసీపీ నాయకులు శాయి రెడ్డి, నుతలపాటి వెంకట శివరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా షేక్ ఖాదర్ మస్తాన్ బాబా ఉరుసు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిలకలూరిపేట మండలం పసుమర్రు లోని షేక్ ఖాదర్ మస్తాన్ బాబా ఉరుసు గంధ మహోత్సవం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. స్థానికులే కాకుండా పలు ప్రాంతాల నుంచి భక్తులు హాజరై మహోత్సవంలో పాల్గొన్నారు. గంధం ఊరేగింపు అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు కక్కిర పుల్లారావు మాట్లాడుతూ మహిమాన్వితమైన ఈ దర్గాకు వంశ పారంపర్య ధర్మకర్తలుగా వుంటున్నట్టు తెలిపారు. మొక్కులు చెల్లించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తున్నట్టు తెలిపారు. దాదాపు 5 వేల మంది హాజరైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తానికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జనసేనలోకి చేరిన కొత్తపాలెంవాసులు

విశాలాంధ్ర-వినుకొండ: నూజెండ్ల మండలం పువ్వాడ కొత్తపాలెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. వినుకొండ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాజకీయాల్లో మార్పు కోసం ఆలోచించే యువత కోసం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, రాష్ట్రంలో యువకుల్ని నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కళ్యాణ్‌దని ప్రజా సమస్యలపై స్పందించేది జనసేన మాత్రమేనని, వారాహి యాత్ర ద్వారా రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రం మారనున్నదని, రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ గెలిచి తీరుతుందని శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో 67వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ సిబ్బంది, సీనియర్ బ్రాంచ్ మనేజర్ బి.లక్ష్మినాయక్ కేక్ కట్ చేసి బ్రాంచ్ సిబ్బందికి, కస్టమర్స్‌కు స్వీట్స్ పంచిపెట్టారు. లక్ష్మీ నాయక్, మాట్లాడుతూ 66 వసంతాలు పూర్తి చేసుకొని 67లోకి అడుగిడుతున్న సందర్భంగా ఎల్ఐసి అధికారులకు, సిబ్బందికి, కస్టమర్లకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ఐసి ద్వారా కస్టమర్లకు ఎటువంటి సేవలను అయినా అదించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని, కస్టమర్లు ఆనందమే తమ ధ్యేయమన్నారు. ఇప్పుడే పుట్టిన పసికందుల నుండి 80ఏళ్ల వయసు వారి దాకా ఎల్ఐసి ఇన్సూరెన్స్ కల్పిస్తుందన్నారు. సేవలను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: గ్రేటర్ వినుకొండ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అడిగొప్పల నీలంపాటి అమ్మవారి దేవస్థానంలో ఆలయ సిబ్బందికి వస్త్రదానం, పేదలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వినుకొండ రోటరీ ప్రెసిడెంట్ చిరుమామిళ్ల కోటేశ్వరరావు, రోటరీ సభ్యురాలు విజయలక్ష్మి, కంకణంపాటి రోజా రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల సంఖ్య మరింత తగ్గించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో 2021వ సంవత్సరంలో జనవరి నుండి జూలై వరకు 455 ఆక్సిడెంట్స్ జరగ్గా, 2022లో 459, 2023లో 351 ఆక్సిడెంట్స్ జరిగాయని, ఈ సంవత్సరం ఆక్సిడెంట్స్ తగ్గడం శుభపరిణామే అయినా మరింత తగ్గాల్సిన ఆసరం ఉందని జిల్లా కలెక్టర్, డిస్టిక్ రోడ్ సేఫ్టీ కమిటీ చైర్మన్ లోతేటి శివశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదల నివారణకు పలు సూచనలు చేశారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో డిపార్ట్మెంట్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్, రవాణా, అర్అండ్‌బి, నేషనల్ హైవేస్, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామాల్లో కూడ చాలామంది మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురౌతున్నారని, ఈ విషయంలో ప్రజలకు అవగాహన కలిగించాలని ఎక్సైజ్, రవాణా శాఖలను కలెక్టర్ ఆదేశించారు. కాలేజ్ విద్యార్థులకు కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పోలీస్, రవాణ శాఖలను ఆయన కోరారు. గణపవరం , తిమ్మాపురం జంక్షన్లలో లైటింగ్ సరిగా లేకపోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె.పరంధామ రెడ్డి తెలుపగా లైటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్ సేఫ్టీ బుక్లెట్లను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఆర్అండ్‌బి ఇ.ఇ రాజ నాయక్, ఆర్డీవో శేష్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాస రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఎస్టీయూ నిరసన

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఎన్నికల హామీల్లో భాగంగా మానిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు దాటినా జీపీఎస్ చర్చలతో కాలయాపన చేయడం దారుణమని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో ఎస్టీయూ ఆధ్వర్యంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుంచి సీపీఎస్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలు ఛత్తీస్‌ఘడ్. రాజస్థాన్. హర్యానా, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ రద్దు చేశారని అన్నారు. సీపీఎస్ రద్దు ప్రాధాన్యత గుర్తించాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సీపీఎస్ రద్దుపై ఉద్యమానికి వెనక్కి తగ్గమని, ఢిల్లీలో సైతం ధర్నా చేశామని అన్నారు. పాత పెన్షన్ పునరుద్దరించాలని సీపీఎస్ వద్దు ఓపీఎస్ ముద్దు, ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్, పీఎఫ్ఆర్‌డీఏ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి మూడు లక్షల కుటుంబాలను దూరం చేసుకుంటారని అనుకోవడం లేదని అన్నారు. అనంతరం నరసరావుపేట సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, సీపీఎస్ కన్వీనర్ ఎన్.కాలేషా, సయ్యద్ సబ్బీర్, వడ్లాన జయప్రకాష్, అట్లూరి శ్రీనివాసరావు, సుమలత, టి.కుమారి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

గడువు లోపల గృహ నిర్మాణాలు చేపట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల గృహ నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో గృహ నిర్మాణ శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గృహ నిర్మాణాల ప్రక్రియలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని దినాలను మరింత పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్ష్యసాధనలో అలసత్వం వహించవద్దని ఆయన సూచించారు. కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వారి సూచనలను పరిగణనలోకి తీసుకొని త్వరితగతను పనులను పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి బుధవారం నిర్వహించే క్షేత్రస్థాయి పరిశీలనలో హౌసింగ్ శాఖపై దిష్టి సారించి గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ శాఖ ఈఈ శివలింగం, హౌసింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం చరిత్రలో నిలిచిపోతుంది: చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర సాహస యాత్రగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో పెద్ద ఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నుండి పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. మిగిలిన పాదయాత్ర కూడా విజయవంతంగా కొనసాగాలని మల్లమ్మ సెంటర్ లోని వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘీభావ పాదయాత్రలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్, నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దురాళ్ళు ఏర్పాటు

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రభుత్వ ఆదేశాల మేరకు రీసర్వే పూర్తయిన గ్రామాలలో రైతుల పొలాల మధ్య హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. మండలంలో కనమర్లపూడి గ్రామంలో రైతుల పొలాలకు హద్దురాళ్ళ ఏర్పాటును శుక్రవారం ప్రారంభించారు. తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని కనమర్లపూడి, పోట్లూరు, వేల్పూరు, పిచికలపాలెం రెవెన్యూ గ్రామాల పరిధిలో రీసర్వే పూర్తయిందని, శానంపూడి రెవెన్యూ పరిధిలో రీసర్వే పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. కనమర్లపూడిలో రైతుల పొలాల మధ్య పాతేందుకు 1390 హద్దురాళ్ళను ప్రభుత్వం పంపడం జరిగిందని, రైతుల సమక్షంలో హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రీసర్వే పూర్తయిన గ్రామాలలోని రైతులకు ప్రభుత్వం త్వరలో శాశ్విత భూహక్కు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. మాజీ సర్పంచ్ తన్నీరు అంకారావు, వైసీపీ మండల కోఆర్డినేటర్ బోడెపూడి శ్రీనివాసరావు, రీసర్వే డీటీ నాసరయ్య, వీఆర్వోలు మంగయ్య, రాధ, విలేజ్ సర్వేయర్లు హరికృష్ణ, నాగేశ్వరరావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొల్లాపై కోర్టులో ఫిర్యాదు..

విశాలాంధ్ర-వినుకొండ: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు మరికొందరిపై ఒకరు న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. పరిశీలించిన స్థానిక జూనియర్ సివిల్ కోర్టు 3768/2023 నెంబరు కేటాయించింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి వినుకొండ మండలం జాలల పాలెం కు చెందిన సురభి వెంకటేశ్వర్లు వెల్లటూరు రోడ్డులో సర్వేనెంబర్ 229/3-18లో ఎకరం కొన్నారు. ఇటీవల దాన్ని కొందరు ఆక్రమించే యత్నం చేశారు అధికారులు అది అసైన్మెంట్ భూమి అని చెప్పగా స్వాధీన ప్రక్రియ అడ్డుకునేందుకు వెంకటేశ్వర్లు హైకోర్టును ఆశ్రయించారు. భూమి అతని ఆధీనంలో ఉన్నట్లయితే న్యాయ ప్రక్రియ అనుసరించకుండా స్వాధీనం చేసుకోవద్దని హైకోర్టు అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అనంతరం మే 16న అపరిచిత వ్యక్తి ఫోను చేయగా కారంపూడి రోడ్డులోని కన్వర్షన్ హాలుకు వెళ్ళగా తనను దూషించారని తెలిపారు. దీనిపై నాడు పోలీసులకు ఫిర్యాదు చేయగా రాజకీయ పలుకుబడి కారణంగా కేసు నమోదు చేయలేదన్నారు. ఇందుకు బాధ్యులైన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు అప్పటి వీఆర్ఓ తదితరులపై చర్యల నిమిత్తం పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని స్థానిక కోర్టులో అభ్యర్థించారు. దాఖలు చేసిన సిఎఫ్ఆర్‌ను వినుకొండ కోర్టు స్వీకరించిందని వెంకటేశ్వర్లు తరుపు న్యాయవాది పరుశురాం తెలిపారు.

పవనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని తిరుమల స్టిక్కరింగ్ షాప్ దగ్గర జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల ఖాసీం సైదా, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం ఆధ్వర్యంలో పవనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకునే స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అభివృద్ధి గురించి ఈ నెల 5న గురజాల ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా పల్నాడు ప్రాంత యువతి యువకులు ఉద్యోగ అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని, ఇలాంటి వలసలు ఆగాలంటే జనసేన ప్రభుత్వం రావాలన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కటికం అంకారావు, పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, బయ్యవరపు రమేష్, షేక్ మదీనా, గుర్రం కోటేశ్వరావు, ఆవుల రమేష్, పసుపులేటి నరసింహారావు, ముక్కంటి, అబ్దుల్ గఫూర్, బేతంచర్ల ప్రసాద్, జెస్సీ, కొండ మేస్త్రి, అంబటి సాయి, దూదేకుల ఖాసీం, కార్తీక్, పరమేష్, అశోక్, సైదవలి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత హక్కు కల్పించేందుకే రీసర్వే: జేసీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : రైతుల భూములకు శాశ్వత హక్కు కల్పించేందుకు రీ సర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, తహశీల్దార్‌తో సర్వేపై సమీక్షలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 113 గ్రామాలలో రీ సర్వే జరుగుతుందని అన్నారు. జనవరి 30వ తేదీ నాటికి రీ సర్వే కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు. గ్రామాలలో రైతులు రెవిన్యూ అధికారులకు సహకరించాలన్నారు. రైతులు గ్రామాల్లో అందుబాటులో ఉండి సర్వేను పూర్తి చేసుకోవాలని అన్నారు. జగనన్న పాల వెల్లువ జిల్లాలో 273 గ్రామాలలో ప్రారంభించినట్లు, ప్రతిరోజు 13 వేల లీటర్లు పాలు సేకరిస్తున్నామన్నారు. పాడి రైతులు సంక్షేమ కోసం రూ.1.60 లక్షల దాక 7 శాతం రుణాలు అందిస్తున్నామన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షమారాణి, డీటీ నిర్మల కృష్ణ, వీఆర్వో నాగరాజు, ప్రసాదు, పాల్, సైదా, జోజి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాస్పడి గ్రామంలో జగనన్న కాలనీ పరిశీలించి మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు.

బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-బెల్లంకొండ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బూత్ లెవెల్ అధికారులతో పెదకూరపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రామచంద్రరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 జనవరి 6 నుంచి 2023 ఆగస్టు 31 వరకు ఓట్లు తొలగింపుపై నమోదుపై పలురకాల సూచనలు సలహాలు అందించారు. గ్రామాల నుంచి శాశ్వతంగా వెళ్లిపోయిన వారిని గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగించుట, రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే వారి అభిప్రాయాన్ని సేకరించి రికార్డు తయారు చేయాలని వారి అభిప్రాయం ప్రకారమే ఓటు తొలగించాలని ఆయన సూచించారు. అనంతరం బెల్లంకొండ బీసీ కాలనీలో ఓట్లు తొలగింపుపై వచ్చిన ఫిర్యాదుపై స్వయంగా వెళ్లి విచారణ జరిపారు. ఏ ఒక్క ఓటును తొలగించలేదని ఓట్ల తొలగింపుపై వస్తున్న అపోహలు నమ్మవద్దని తెలియచేశారు.

అమ్మవారికి కుంకుమ పూజలు

విశాలాంధ్ర-నాదెండ్ల : నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో మూడో శుక్రవారం సందర్భంగా శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దర్శి అనిల్ కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

భారత్-యూకే సంబంధాలు మరింత బలోపేతం!

విశాలాంధ్ర-గుంటూరు : భారత్‌దేశం వేదికగా జరగబోయే జీ20 సదస్సు ద్వారా భారత్-యూకేల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బ్రిటీష్ డెప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ శుక్రవారం అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ప్రమోషన్స్ కొలాబరేషన్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బ్రిటీష్ డెప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌కు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. యూనివర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో అకడమియాతో పాటు దౌత్యపరమైన అంశాల గురించి విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్‌తో ఆయన చర్చించారు. బ్రిటీష్ డెప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌తో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, వివిధ విభాగాల డీన్లు ప్రత్యేక సమావేశమయ్యారు. బ్రిటీష్ డెప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి అపారమైన ప్రయోజనాలు చేకూరుతాయని వెల్లడించారు.

రూ.95 లక్షలు దాటిన బ్యాంకు కుంభకోణం: ఆర్ఎం

విశాలాంధ్ర-యడ్లపాడు : గత మూడు రోజుల నుంచి యడ్లపాడులోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరుగుతున్న గలాటా, పోలీసుల ప్రవేశం, అధికారుల హడావుడికి తెరదింపుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట రీజినల్ మేనేజర్ శంకరరావు శుక్రవారం సంబంధిత వివరాలను విలేకరులకు తెలిపారు. బ్యాంకుకు చెందిన గోల్డ్ అప్రైజర్ హరీష్ బుధవారం తనఖాకు వచ్చిన 304 గ్రాముల బంగారాన్ని బ్యాంక్‌లో జమచేయకుండా భోజనానికి వెళ్ళటం, ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉండటంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వెంటనే యడ్లపాడు పోలీసులకు చెప్పటంతో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. హరీష్ తల్లి తండ్రులు చీరాల సమీపం నుంచి యడ్లపాడుకు దాదాపు 15 సంవత్సరాల క్రితం వచ్చి బంగారపు షాపును ప్రారంభించారు. ఈ క్రమంలో 2012 నుంచి హరీష్ ఈ బ్యాంక్ లోను, తండ్రి యడ్లపాడు స్టేట్ బ్యాంక్‌లోను అప్రైజర్‌లుగా కొనసాగుతున్నారు. హరీష్ ఫోన్ రాక పోవడంతో సీసీ కెమెరాలను పరిశీలించగా ఆరోజు తాకట్టుకు వచ్చిన బంగారాన్ని హరీష్ తనజేబులో పెట్టుకుని వెళ్లినట్లు తేలిందన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు హరీష్ తల్లిదండ్రులను ప్రశ్నించగా తమకు తెలియదన్నారు. భార్య మాత్రం హరీష్ మధ్యాహ్నం వచ్చి చిలకలూరిపేటకు వెళదాం రమ్మన్నట్లు, తాను నిరాకరించినట్లు వివరించింది. వెంటనే పోలీసులు వారి ఫోన్లను స్వాధీనం చేసికొని హరీశ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. కాగా నకిలీ బంగారం పెట్టి వివిధ పేర్ల మీద(భార్య పేరున కూడా) 47 ఖాతాలను ప్రారంభించి దాదాపు రూ.95 లక్షలు తీసుకున్నట్లు వివరించారు. తన స్నేహితులు, భార్య, ఇంటిప్రక్క వారి పేర్ల పైన రుణాలు పొంది ఆ డబ్బులను హరీష్ తీసికొన్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. కాగా ప్రజల బంగారానికి ఎటువంటి ముప్పు లేదని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని శంకరరావు హామీ ఇచ్చారు. అయితే ఈ కుంభకోణం గత 2,3 యేళ్లుగా నడుస్తున్నట్లు ఆడిట్‌లో కూడా ఇదే అప్రైజర్ తనిఖీలు ఉండటంతో వెలుగులోకి రాలేదని అన్నారు.

సాంకేతికత అందిపుచ్చుకోవాలి: ఎంపీ

విశాలాంధ్ర-నరసరావుపేట: ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకుంటూ మనసు పెట్టి పిల్లలకు పాఠాలు చెప్పే ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడేనని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు అన్నారు. కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాల మహోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమంపై ఉపాధ్యాయులకు శిక్షణ అవసరమైతే నిర్వహించేం దుకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకొని చేసుకోపోవడమే లక్ష్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు పనితీరు మెరుగుపరుచుకోవాలి అన్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పాటు పడేలా చేయడమే కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన 34 మంది ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులను సత్కరించారు.

ఏపీవో రామారావు బాధ్యతలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం శావల్యాపురం మండల ఏపీవోగా కటారపు రామారావు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య సమక్షంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలంలో ఏపీవోగా పనిచేస్తూ సాధారణ బదిలీపై శావల్యాపురానికి వచ్చారు. ఇప్పటివరకు టీఏగా పనిచేస్తున్న బేబీరోజ ఇన్చార్జి ఏపీవోగా విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించేందుకు కార్యాలయానికి వచ్చిన ఏపీవో రామారావుని ఉపాధిహామీ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఎక్కువ 100పనిదినాలు కల్పించాలన్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భజలాలు పెంపు

విశాలాంధ్ర-దుర్గి : వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా ఎక్కడిక్కడ ఇంకుడు గుంతల్లో ఒడిసి పట్టడంతో భూగర్భజలాలు పెరుగుతాయని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. రూఫ్ టాప్ వాటర్ హార్వేస్టింగ్ ట్రచ్చర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ఇంకుడుగుంత నిర్మాణానికి ఎంపీపీ సునీత సాయి శంకర్, సర్పంచ్ గొంది నాసరయ్య, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య భూమిపూజ చేశారు. అనంతరం ఏపీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు మీద పడ్డ వర్షపు నీటిని ట్రచ్చర్‌లో ఒడిసి పట్టడమే రూఫ్ టాప్ వాటర్ హార్వేస్టింగ్ ట్రచ్చర్స్ కార్యక్రమం ఉద్దేశమన్నారు. అడిగోప్పల-2, ధర్మవరం-4, కంచరగుంట్ల-2, ముటుకూరు-6, పోలేపల్లి-2, రాజానగర్-1, తేరాల-1, కోలగుట్ల-2 చొప్పున మంజూరుకు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర-నూజెండ్ల : లైట్ హౌస్ గ్రామమైన తలార్లపల్లి గ్రామంలో శుక్రవారం ఐటీసీ బంగారు భవిష్యత్తు-సెర్ప్ సంస్థల వారిచే ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను సర్పంచ్ కిష్టం ఏడుకొండలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ హెచ్ఆర్‌డీ రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా జీవించాలంటే ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రాలు సామాజిక ఇంకుడు గుంటలచే మురుగు నీరు నిర్వహణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు నిర్వహణ రక్షిత మంచినీటి సేకరణకు ఎస్‌బీఎం అండ్ జేజేఎం కార్యక్రమాలు తప్పనిసరిగా అమలు జరగాలని కోరారు. అనంతరం ఐటీసీ-సెర్ప్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెత్త సురక్షిత నిర్వహణ, మురుగునీరు నిర్వహణ, మరుగుదొడ్లు మొదలగు వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు జక్కిరెడ్డి అంజమ్మ వెంకటేశ్వర రెడ్డి, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు చెన్నారావు, వెంకటేశ్వర్లు, సీఓ ప్రదీప్, ఐటీసీ-సెర్ప్ రిసోర్స్ పర్సన్ బొల్లయ్య, గ్రామ పెద్దలు లేళ్ల అంజిరెడ్డి, గాలం నాగేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్లు జక్కిరెడ్డి పద్మ, రత్నమ్మ, సామ్రాజ్యం, సీతమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల నిరసన

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర ప్రభుత్వం ఆస్తుల రిజిస్ట్రేషన్ విధానంలో నూతనంగా తీసుకొస్తున్న కార్డ్ ప్రైమ్ 2.0పై డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం కార్డ్ ప్రైమ్ 2.0ను ప్రజలు, కక్షిదారులపై రుద్దుతుందని అన్నారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఆస్తులకు భద్రత ఎలా సాధ్యమని రైటర్ల సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన సాఫ్ట్వేర్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుంటి వేణుగోపాల్ వినుకొండలో డాక్యుమెంట్ రైటర్లతో సమావేశమయ్యారు. దశాబ్దాలుగా డాక్యుమెంట్ రైటింగ్ వృత్తిపై ఆధారపడిన రైటర్లకు ప్రభుత్వం భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానంపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైటర్లు కరపత్రాలు ప్రదర్శిస్తూ తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో వినుకొండ డాక్యుమెంట్ రైటర్లు, వారి సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వారి దేవాలయంలో మూడో శ్రావణ శుక్రవారం సందర్భాన్ని పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలు పెద్దసంఖ్యలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛరణతో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త పర్యవేక్షించగా కార్యక్రమాలన్నిటిని ఆలయ కార్యనిర్వహణ అధికారి గోపి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది, దేవాదాయ ధర్మదాయ అధికారులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కేఆర్‌కే విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-అద్దంకి : పేరెన్నిక గల సిస్కో నెట్వర్కింగ్ అకాడమీ ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులో స్థానిక కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి,మోహనరావు తెలిపారు.విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంలో కీలక పాత్ర పోషించి శిక్షణ ఇచ్చిన జెకెసి మెంటార్ వినుకొండ రమేష్‌ను,జెకెసి కోఆర్డినేటర్ నిర్మలారాణిలను ప్రిన్సిపాల్ అభినందించారు.కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ వి,మోహనరావు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు.

దేవస్థానంలో సామూహిక వ్రతాలు

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని చెరుకూరులో వేంచేసియున్న శ్రీత్రివిక్రమ స్వామివారి దేవస్థానం నందు శ్రావణమాసంలో పౌర్ణమికి వచ్చు శ్రావణ మూడవ శుక్రవారం అత్యంత వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు జరిగాయి. వ్రతములో మూడు వందల మంది భక్తులు పాల్గోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయినారు. ఆలయ స్వాములు వారు నల్లూరి సీతారామాచార్యులు, శ్రీనివాసమూర్తి, కృష్ణమాచార్యులు, ఫణి రామలింగేశ్వరశర్మ వ్రతములలో క్రతువులు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి మల్లవరపు నాగయ్య భక్తులకు అసౌకర్యము కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు

విశాలాంధ్ర-అద్దంకి ; సింగరకొండ శ్రీలక్ష్మీ నరశింహస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా 108 మంది మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు. పూజలలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరపున పూజా సామాగ్రిని సమకూర్చారు. అనంతరం భక్తులకు దేవస్థానం వారు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ నర్రావుల ఏడుకొండలు,ఈవో కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలో నూతనంగా అర్హులైన 275 మంది పెన్షన్ దారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఎం.పి.డి.ఓ .కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీరాల వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు వందశాతం అందజేయడం జరుగుతుందని, వేటపాలెం మండలంలోని పందొమ్మిది సచివాలయాలకు గాను 275 మందికి నూతనంగా పెన్షన్ ఇవ్వడం జరిగిందని, కొత్తగా మరో మూడువందల ఆరు అర్జీలు వచ్చాయని అర్హులైన వారందరికీ పెన్షన్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ .నేతాజీ, మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్, రామన్నపేట సర్పంచ్ కుందేటి రమణ,ఆర్.బి.కె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, రామన్నపేట సెక్రెటరీ సురేంద్ర, దేశాయిపేట సెక్రెటరీ శ్రీనివాసరావు, చల్లారెడ్డి పాలెం సెక్రెటరీ శివలీల, లేళ్ల శ్రీధర్, జంగిలి రాముడు, బొడ్డు సుబ్బారావు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ వర్ధంతి విజయవంతం చేయండి

విశాలాంధ్ర - యద్దనపూడి : స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని వైసిపి మండల నాయకులు తెలిపారు.పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్ ఉదయం 10 గంటలకు పర్చూరు పార్టీ కార్యాలయ ఆవరణ నందు వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఉదయం 11 గంటలకు యద్దనపూడి మండలం జాగర్లమూడి గ్రామంలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు.ఉదయం 11:30 నిమిషాలకు యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు.కావున ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసినదిగాకోరారు.

పేరాల హైస్కూల్‌లో స్వచ్ఛతా పక్వాడ్

విశాలాంధ్ర - చీరాల : స్వచ్ఛత పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు15వ తేదీ వరకు స్వచ్ఛత పక్వాడ్ కార్యక్రమాల అమలుకు కేంద్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిందని ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్‌రాజు అన్నారు. స్వచ్ఛతా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పేరాలలోని ఆంధ్రరత్న మునిసిపల్ హైస్కూల్ లో శుక్రవారం స్వచ్ఛతా శపథం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు మాట్లాడుతూపాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పరిసరాల శుభ్రత,ఆరోగ్యం,చేతులు కడుక్కోవడం,మాస్క్ ల వినియోగం,తదితర అంశాలను వివరించామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘాలను ఏకం చేసేందుకు కృషి

విశాలాంధ్ర - చీరాల : ప్రతిభావంతులైన పేదలకు విద్య, ఉపాధి అంశాలలో చేయుతనిచ్చేందుకు, రాష్ట్రంలోని రెడ్డి సంఘాలన్ని ఏకం చేస్తు సేవలందించే విధంగాకృషి చేస్తానని రెడ్డి జెఏసి జిల్లా అధ్యక్షుడు ఆట్ల సుబ్బారెడ్డి అన్నారు.విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి జెఏసి ఆధ్వర్యంలో 26 జిల్లాల అధ్యక్షులను ఎన్నుకొని రాష్ట్ర అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో చీరాలకు చెందిన ఆట్ల సుబ్బారెడ్డిని బాపట్ల జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ సలహాదారు బత్తుల బ్రహ్మారెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,జాతీయ జెఏసి నాయకులు పోలిమేర వెంకటరెడ్డి, సత్యన్నారాయణ రెడ్డి,బాల బ్రహ్మారెడ్డి, కరుణకర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బలుసులపాలెంలో పొలంబడి

విశాలాంధ్ర - చెరుకుపల్లి (బాపట్ల): రైతులకు ఖరీఫ్ సీజన్లో ఉపయోగపడే సలహాలు సూచనలు ప్రతివారం పొలంబడి కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆయన బలుసులపాలెం పంచాయతీ పరిధిలోని రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు. ప్రస్తుత సీజన్లో పొలంలో ఉన్న మిత్ర,శత్రు పురుగుల నిష్పత్తిని తెలుసుకొని తద్వారా ఏ మందులు వాడాలో తెలుసుకోవాలన్నారు. పొలంలో తెగుళ్ల శాతాన్ని బట్టి రసాయన మందులు ఏ మోతాదులో వాడాలో తెలియజేయడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా రైతులకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దాసరి మాధవి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో అడ్డగోలుగా అక్రమ లేఅవుట్లు

- పంట కాలువలు అన్యాక్రాంతం
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- మొద్దు నిద్రలో అధికారులు
- మోసపోతున్న కొనుగోలుదారులు
- నోటీసులు జారీ చేస్తాం : డీపీవో

శివాలయం రోడ్డులో అక్రమంగా వెలిసిన వెంచర్

పంటభూమిని వెంచర్‌గా మార్చి గేట్ ఏర్పాటు

విశాలాంధ్ర - కర్లపాలెం : రాజకీయ నాయకుల అండదండలు.. అధికారులకు ఆమ్యామ్యాలు వెరసి అక్రమ లేఅవుట్లు పుట్టగోడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జిల్లా కేంద్రంకు పక్కన ఉన్న కర్లపాలెం మండలంలో అక్రమ లేఅవుట్లు రోజు రోజుకు అడ్డగోలుగా వెలుస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా రియల్ దందా జోరుగా సాగుతోంది. అధిక శాతం రియల్టర్లకు రాజకీయ నాయకుల అండదండలు అధికంగా ఉన్నాయి. దీంతో వారి ఇష్టానుసారంగా నిబంధనలు తుంగలో తొక్కి వెంచర్లు వేస్తున్నారు. భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చి విక్రయించదానికి కనీస ప్రమాణాలు పాటించటం లేదు. కర్లపాలెం పంచాయితీలో అత్యధికంగా అక్రమ లేఅవుట్లు పుట్టుకురావటం అధికారల తీరుకు అద్దం పడుతుంది. రియల్టర్ల దెబ్బకు పంట కాలువలు, మురుగునీటి కాలువలు పూర్తిగా అక్రమణకు గురై కాలువలు, బోదెలు మట్టితో పూడ్చి వేస్తున్న సంబంధిత అధికారులు మొద్దు నిద్రలో జోగుతున్నారు. కర్లపాలెం పంచాయితీలోని శివాలయంకు సమీపంలో అక్రమంగా వెంచర్ వెలిసింది. దర్జాగా నిబంధనలు ఏ మాత్రం పాటించకుండా ప్లాట్లగా మార్చి సోమ్ము చేసుకుంటున్నారు ఖద్దరు చొక్కాలు. పచ్చని పొలాన్ని హద్దులుగా మార్చి మట్టితో పూడిక చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. దీనికి తోడు కర్లపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో పూర్తి స్థాయి అనుమతులు లేకుండా వేసిన వేంచర్లో ఇళ్ల నిర్మాణం జరుగుతున్నా అధికారులు తమకే పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. యంవీరాజుపాలెం శివారులో వేంచర్ వేసి ప్లాట్లు అమ్మకం జోరుగా సాగుతున్న అధికారులెవ్వరూ కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. పంచాయతీకి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని పూర్తిగా గండిపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవటంలో వెనకంజ వేస్తున్నారు.

నిబంధనలు ఇవీ...

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేయాలంటే ముందుగా ఆర్డీవో అనుమతి పొందాలి. ఆర్డీఓ అనుమతి పొందిన తర్వాత భూమా మార్పిడి రుసుం చెల్లించి పంచాయతీలో అఅవుట్‌కు అప్రూవల్ పొందాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించిన అనంతరం అధికారులు తాత్కాలిక అనుమతులు ఇస్తారు. లేఅవుట్ రుసుం, సెక్యూరిటీడిపాజిట్, వాటర్ స్ట్రక్చర్ రుసుం చెల్లించాలి. లేఅవుట్‌లో 33 అడుగుల వెడల్పుతో రహదారి సిమెంటు కాంక్రీటు మురుగు కాలువలు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. అనుమతి పొందిన భూమిలో 10 శాతం భూమిని పంచాయతీలకు దఖలు చేయాలి. ఈ నిబంధనలు కర్లపాలెంలో ఎక్కడా అమలు కావడం లేదు.

నోటీసులు జారీ చేస్తాం..

రాంబాబు, జిల్లా పంచాయతీ అధికారి

కర్లపాలెంలో అక్రమంగా వేసిన లేఅవట్లుపై చర్యలు తీసుకుంటాం. ముందుగా యజమానులకు నోటీసులు జారీ చేసి అనుమతులు లేని లేఅవుట్లలో బోర్డులు ఏర్పాటు చేస్తాం. అనుమతులు పరిశీలించకుండా ప్లాట్లు కోనుగోలు చేసి మోసపోవద్దు.నిబంధనలు పాటించని వెంచర్లపై కోరదా ఝుళిపిస్తాం.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తుందని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా తెలిపారు. వై.యస్.ఆర్ రైతుభరోసా-పీఎం కిసాన్ 5వ ఏడాది తొలివిడత పెట్టుబడినిధి, మే నుంచి ఆగస్టు నెల వరకు కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన పంటలకు ఇన్పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సి.ఎం క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లాలోని రైతులకు స్థానిక స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా శుక్రవారం నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అన్నివిధాలా తోడుగా ప్రభుత్వం నిలుస్తుందని చెప్పారు. జిల్లాలో వరుసగా ఐదవ సంవత్సరం మొదటివిడత కింద ఒక లక్షా 70,965 మంది రైతులకు రూ.94.03 కోట్లను విడుదల చేసిందన్నారు. అలాగే 16,393 మంది కౌలురైతులకు అయిదో సంవత్సరం వై.ఎస్.ఆర్. రైతు భరోసా మొదటి విడతగా రూ.12.29 కోట్ల నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేసిందన్నారు. వై.యస్.ఆర్ రైతుభరోసా పి.ఎం. కిసాన్ పథకం ద్వారా ప్రతిరైతు కుటుంబానికి సాగు పెట్టుబడి నిధి రూ.13,500లు చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అలాగే ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ కౌలు రైతులు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ప్రభుత్వం నిధులు ఇచ్చిందని వివరించారు. శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత మాట్లాడుతూ రైతుల పక్షపాతి ప్రభుత్వంగా పాలన సాగుతోందన్నారు. రైతులకు వ్యవసాయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని వివరించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని చెప్పారు. కౌలు రైతులకు మేలు చేయాలనే దృక్పథంతో అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. సాగుచేస్తున్న ప్రతి రైతుకు అధికలబ్ధి చేకూర్చేలా పాలన సాగిస్తున్నారని వివరించారు. ఆగష్టు మాసంలో వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి వినియోగంలో అశ్రద్ధవహించవద్దని రైతులకు సూచించారు. పోలవరం, పట్టిసీమ నుంచి ప్రత్యేక మోటర్ల ద్వారా నీరు తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సెప్టెంబరు మాసంలో వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ ప్రకటించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ మంతెన దశరథమ హేరాజు, వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఉద్యనవన శాఖ ఏ.డి జెన్నెమ్మ, ఏ.పి.ఎమ్.ఐ.పి పీడీ పి.వి.రమణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తెలిపారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం, ఇతర కారణాలచే మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో ఎస్పీ శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు ప్రతి ఒక పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలు, వారికి రావాల్సిన ఏపీజీఎల్ఐ కారుణ్య నియామకం, ప్రమాద భీమా బెనిఫిట్స్ గురించి స్వయంగా అడిగి తెలుసుకొని, వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలపై సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనందరం ఒక పోలీసు కుటుంబమని, మీకు ఎల్లవేళలా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం తరుపున, పోలీసుశాఖ నుంచి వారికి రావాల్సిన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, కారుణ్య నియామకాలు పొందని కుటుంబ సభ్యుల యొక్క వివరాలు తెలుసుకొని, వారికి త్వరితగతిన కారుణ్య నియామకం పొందే విధంగా చూస్తామని, వారికి ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తనను నేరుగా కలవచ్చునని, తప్పకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ 2023 సంవత్సరం జూన్ 23న అనారోగ్యంతో మరణించిన 2008వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ మోపిదేవి చలపతిరావు సతీమణి శ్రావణికి ఫ్లాగ్ ఫండ్, రూ.25 వేలు, విడో ఫండ్ రూ.50 వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , ఏ.ఓ ఎమ్.ఎఫ్.రహమాన్ , ఏ.ఆర్ డి.ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్ , వెల్ఫేర్ అర్.ఐ బి. శ్రీకాంత్ నాయక్ , డిపిఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడాలి: మంత్రి

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు పర్యవేక్షణ చేస్తూ సత్వరం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మాత్యులు మెరుగు నాగార్జున తెలియజేశారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో వేమూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జగనన్న గృహ నిర్మాణాలు మందకొడిగా సాగుతున్నాయని జగనన్న కాలనీలో,మౌలిక వస్తువులు కల్పించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. తనవరకు నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని స్థాయిలో రావాల్సినటువంటి నిధులు, తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు మీ పరిధిలో ఉన్నటువంటి ఇబ్బంది కూడా తన దృష్టికి తీసుకొస్తే,వాటిని కూడా స్థానిక నాయకులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అధికారులు సమన్వయంతో పని చూస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ముఖ్య అధికారులు అయా శాఖలో జరుగుతున్న పనిని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి అర్జున్ రావు,ఎన్.ఆర్.జి.ఎస్.పి.డి.నాయక్, ఆర్డీవో పార్థసారథి, హౌసింగ్ పీడీ ప్రసాద్, పంచాయతీరాజ్ యస్ ఈ హరే రామకృష్ణ, జడ్పిటిసిలు గాజుల హేమలత, చొప్పర సుబ్బారావు ఉదయ భాస్కరి ఎంపీపీలు యల్లమాటి మోహన్, జాలాది రుబెన్ నాగమల్లేశ్వరి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష, పార్టీ నాయకులు బొల్లి ముంత ఏడుకొండలు విష్ణు మొలకల రెడ్డి య్య దాది సుబ్బారావు, ఐదు మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు డీఎల్‌డీఓగా పదోన్నతి



విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ, సంతమాగులూరు మండలాల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ కృష్ణకు డిఎల్‌డిపిఓగా పదోన్నత లభించింది.ఎంపీడీవోకు డిఎల్ డిపిఓగా పదోన్నతి కల్పిస్తూ శుక్రవారం ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఎంపీడీవో త్వరలోనే పోస్టింగ్ ఉత్తర్వులు అందుతాయని తెలిపారు.ఎంపీడీవోకు పదోన్నతి లభించడంతో పలువురు రాజకీయ నాయకులు సచివాలయ సిబ్బంది ఆయా శాఖల అధికారులు అభినందనలు తెలిపారు.

కోర్టు ట్రయిల్ మానిటరింగ్ సమర్థవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - బాపట్ల : నిందితులు చట్టం నుండి తప్పించుకోకుండా సమర్థవంతంగా కోర్టు ట్రయిల్ మానిటరింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో 2022 ఏడాదిలో నమోదై ఇంకా విచారణ దశలో వున్నా మిస్సింగ్ కేసుల గురించి విచారించారు. సెప్టెంబర్ 9న జరగనున్న మెగా లోక్ అదాలత్‌లో రాజీ చేయదగ్గ కేసుల , మహిళలపై జరిగిన నేరాలలో నిందితులకు శిక్షలు పడేవిధంగా తీసుకోవలసిన చర్యల గురించ్ అధికారులతో సమీక్షించారు. పిపిటి ద్వారా స్క్రీన్ పై కేసులను ప్రదర్శించి పోలీస్ అధికారులు చేసిన దర్యాప్తు పురోగతిని తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేస్ నమోదైన వెంటనే వేగవంతంగా దర్యాప్తు చేయాలన్నారు. మిస్సింగ్ కేసుల విషయంలో జాప్యం జరిగేకొద్ది సాక్ష్యాధారాలు కనుమరుగు అయ్యే అవకాశం ఉందన్నారు. సరైన సాక్షదారులు లేకపోవడం వల్ల కేసును ఛేదించడం చాలా కష్టతరం అవుతుందన్నారు. మిస్సింగ్ కేసు నమోదు అయిన వెంటనే ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని దర్యాప్తు చేసి కేసును ఛేదించాలన్నారు. సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలన్నారు. రాజీ చేయదగిన కేసులలోని ఇరుపక్షాల వారికి నోటీసులు జారీ చేసి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించి లోకదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వారికి వివరించి ఇరుపక్షాల మధ్య ఉన్న సమస్యను సామరస్యంగా పరిష్కరించాలన్నారు. కోర్టుల చుట్టూ తిరిగి సమయం ధనాన్ని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్‌లో వారి సమస్యలను రాజీమార్గం ద్వారా పరిష్కారం చేసుకుంటే వారి మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందనే విషయాన్ని వారికి గుర్తు చేయాలన్నారు. గతంతో పోలిస్తే మెరుగ్గా కేసులను పరిష్కరించాలని ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. మహిళలపై జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. హత్య, రేప్, ఫోక్సో కేసులలో విచారణ వేగవంతంగా జరగాలన్నారు. కేసులు దర్యాప్తులో ఒక క్రమ పద్ధతిలో భౌతిక సాక్షాదారాలను సేకరించాలన్నారు. లైంగిక వేధింపులు, అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుండి తప్పించుకునే వీలులేకుండా కృషి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు టి. వెంకటేశ్వర్లు, ఎస్. ప్రసాద్‌రావు, టి.మురళీకృష్ణ, డిసిఆర్బి సీఐ పి. బాల మురళీకృష్ణ తదితరులున్నారు.

ఎస్టీల అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర - మార్టూరు : ఎస్టీల ప్రయోజనాలు, సమస్యల పరిష్కారానికి గిరిజనులంతా ఏకమై తెలుగుదేశంతో కలిసి రావాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎస్టీ సెల్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గిరిజన తెగల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి ప్రధానమైన అంశాలు,డిమాండ్లను 2024 తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచేలా అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ఏలూరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేసామన్నారు.ఏ ప్రభుత్వం హయాంలో చేయని అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిచూపించామని గుర్తు చేశారు.గిరిజనులకు కార్పొరేషన్ తో లక్షలాది రూపాయల రుణాలు ఇచ్చామన్నారు.ఎస్టి కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు విద్యుత్ సైడ్ డ్రైన్‌లు, ఇల్లు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.అనేక గిరిజన గ్రామాలను, కాలనీలను దత్తత తీసుకుని సబ్ ప్లాన్ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసామని గుర్తు చేశారు.వైసిపి ప్రభుత్వం గిరిజనులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను దారిమళ్ళించడం వల్ల గిరిజన గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు.అందుకే ఎస్టీల ప్రయోజనాలు సమస్యల పరిష్కారానికి గిరిజను లంతా తెలుగు దేశం పార్టీతో కలిసి రావాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, పార్లమెంట్ ఎస్టీ సెల్ కార్యదర్శి అద్దురి వెంకటేశ్వర్లు , పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతులు మీడియా కోఆర్డినేటర్ ఇండ్ల శ్రీనివాసరావు , కారంచేడు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పొన్నరుసు వెంకటేశ్వర్లు, చిన్నగంజం మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాచూరి కుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

బాధిత మహిళల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : డ్వాక్రా సంఘాల పేరుతో మెప్మా సిబ్బంది పలు బ్యాంకులలో రుణాలు తీసుకొని మోసం చేసిన విషయంలో బాధిత మహిళా సంఘాల గ్రూపులకు న్యాయం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతు మెప్మా ఆర్పీ మరియు సిబ్బంది పేద మహిళలుని టార్గెట్ చేసి అక్రమ గ్రూపులతొ దొంగ లోన్లు తీసుకుని బకాయిలు చెల్లించకుండా మహిళల్ని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. పేద మహిళలు పేర్లతో లోన్లు తీసుకున్న వారి వివరాలను రాతపూర్వకంగా రేపల్లె మెప్మా సిబ్బందికి ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా ఉన్న మోపిదేవి వెంకట రమణ రావు కలగజేసుకుని పేద మహిళలు సమస్య పరిష్కారం చేయడం కోసం పూనుకోవాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రేపల్లె పట్టణ కమిటి అధ్యక్షురాలు షేక్.జహీద్ కార్యదర్శి షేక్.ఆశ, గౌరవాధ్యక్షురాలు ఆర్.నాగమణి ఇతర డ్వాక్రా మహిళలు గౌసియా భూలక్ష్మి,షబానా సుల్తానా నాయకులు కె.ఆశ్వీరాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో భవనం శేషమాంబ సూచించారు.శుక్రవారం మండలంలోని చందోలు గ్రామ సచివాలయంను ఎంపీడీవో ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది హాజరు పట్టి రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్ వివరాలు, వివిధ పథకాలకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారుల జాబితాలను సచివాలయంలో తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు.ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను నిర్దీత గడువులోపు పరిష్కరించాలని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతుందా లేదా అనేది పరిశీలన చేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సచివాలయ సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలందించాలని తెలియజేశారు.ఎంపీడీవో వెంట సచివాలయ సెక్రెటరీ వీరేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరి తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన గుజరాత్ బృందం

విశాలాంధ్ర - మార్టూరు : కోలాలపూడిలో శుక్రవారం గుజరాత్ గవర్నర్ ఆదేశాలతో పంపిన బృందం ప్రకృతి వ్యవసాయ పద్ధతితో సాగుచేసిన పంటలను పరిశీలించారు. బృందం సభ్యులు దీక్షిత్,యోగేష్ సోమయ్యలు,బోలగాని వెంకటస్వామి, పండించిన పంటలు పరిశీలించారు.కూరగాయల సాగు, జమ తోటల పెంపకం, నవ ధాన్యాలు పరిశీలించారు. పంటలు బలంగా ఉండేందుకు దోహదపడే ద్రవ జీవామృతం, పురుగుల నివారణకు దోహదపడే నియమాస్త్రం తయారీని పరిశీలించారు.పండిన పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ పై రైతు వెంకటస్వామితో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వాణిశ్రీ,కో ఆర్డినటర్ వెంకట్రావు, పి.డి.ఎం. ఎస్.బ్రహ్మయ్య, ఏ. టి.ఎం వాసు బాబు, ఏ. పి.ఎం రాజారత్నం, సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ ,రహమను తదితరులు పాల్గొన్నారు.

చాన్‌బాషా మృతికి హరనాథ్‌బాబు నివాళి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని నిజాంపట్నం పంచాయతీ శివారు తోటలబారుకు చెందిన చాన్ బాషా (27) అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు శుక్రవారం చాన్‌బాషా భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.చిన్నవయసులోనే చాన్ బాషా అకాల మరణం చెందటం పట్ల విచారం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అయన వెంట మండల సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్, షా, చిన్న బాజీ (చికెన్ షాప్), వార్డ్ మెంబర్ బాషా, ముస్లిం పెద్దలు తదితరులు ఉన్నారు.

రైతులకు ఆత్మహత్యలే శరణ్యం

విశాలాంధ్ర - బల్లికురవ : అప్రకటిత విద్యుత్ కోతలతో వేల రూపాయలు పెట్టుబడులు పెట్టిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని విద్యుత్తు మోటర్లు కాలిపోతున్నాయని ఇదే పరిస్థితి కొనసాగితే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం బల్లికురవ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అద్దంకి సంతమాగులూరు రోడ్డుపై రైతులు బైఠాయించి ఆందోళన చేయటంతో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ను ముట్టడించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రోజుకి 9 గంటల వ్యవసాయానికి విద్యుత్ ఇస్తామని చెప్పి కనీసం రెండు గంటలు కూడా సక్రమంగా విద్యుత్తు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి మిరప,పత్తి,కంది,మొక్కజొన్న తదితర పంటలు సాగు చేశామని వర్షాలు లేకపోవడంతో పూర్తిగా బోర్లు పైనే ఆధారపడాల్సి వచ్చిందన్నారు.కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక 24 గంటలు పొలం వద్ద కాపలా ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని,వేలాపాలలేని విద్యుత్ కోతలతో మోటర్లు కాలిపోతున్నాయని దీంతో పంటలు పూర్తిగా ఎండు ముఖం పట్టాయని రైతులు వాపోయారు.వీఈ ఆందోళనలో పార్టీలకతీతంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

'రాష్ట్రంలో భస్మాసుర పాలన సాగుతోంది'



విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్రంలో భస్మాసుర పాలన సాగుతుందని అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారని తెలుగు దేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు.శుక్రవారం మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కి గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని భవిష్యత్తుకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సీఎం జగన్మోహన్ రెడ్డిని నమ్మి అధికారం అప్పగించారని, అభివృద్ధి ఆగిపోయిందని సంక్షేమం సాగిలా పడుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, మాజీ సర్పంచ్ యామయ్య పాల్గొన్నారు.